TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 31 | బుధవారం 27 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



2 లో..

### లొంగిపోయిన మావోయిస్టు

# దంపతులు.. చెక్కులు అందజేసిన డీజీపీ

దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో
మీరు లొంగిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్

మావోయిస్టు పార్టీలో పసునూరి నరహరి అలియాస్ సంతోష్ కీలక పాత్ర పోషించారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నాలుగున్నర దశాబ్దాలుగా ఆ పార్టీలో ఆయన ముఖ్య భూమిక పోషించారని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మీడియా ఎదుట నర హరితో పాటు ఆయన భార్య ధనమ్మను పోలీసులు ప్రవేశపె ట్టారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు గుర్తించామన్నారు.

### యురేనియంను అమెరికాకు

# అప్పగించాలి లేదా నాశనం చేయాలి..



## ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్..

అమెరికా-ఇరాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చల్లో అణు కార్యక్రమం కీలకాంశంగా మారింది. శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవాలని అమెరికా కోరుతుండగా, అందుకు ఇరాన్ పూర్తిగా అంగీకరించడం లేదు. తాజాగా ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వద్ద ఉన్న అధికంగా శుద్ధి చేసిన యురేనియంను అమెరికాకు అప్పగించాలని, లేదంటే అంతర్జాతీయ పర్యవేక్షణలో పూర్తిగా ధ్వంసం చేయాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమం ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశముందని ట్రంప్ హెచ్చరించారు.

వార్త 2లో




## హైదరాబాద్‌లో కొత్తగా మరో జీసీసీ కేంద్రం

నగరంలో కొత్తగా మరో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్(జీసీసీ) కేంద్రం ఏర్పాటు కానుంది. రీజెనరాన్.. తొలి విదేశీ జీసీసీకి తెలంగాణ ఎంపిక అయింది. మంగళవారం హైదరాబాద్‌లో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో రీజెనరాన్ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వీరి మధ్య ఒప్పందం ఖరారైంది. హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా రీజెనరాన్ అభివృద్ధి చేయనుంది.

2




2

## బీఆర్ఎస్ కోసమే బీజేపీ రైతు యాత్ర: ప్రభుత్వ విప్ వేముల వీరేశం

బీజేపీ నాయకులు చేపట్టిన రైతు యాత్రపై ప్రభుత్వ విప్ వేముల వీరేశం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈరోజు(మంగళవారం) సీఎల్పీ మీడియా హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు చేసేది దద్దమ్మల యాత్ర అంటూ వ్యాఖ్యానించారు.

### మజ్లిస్ ఒత్తిడితో

# జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేశారు..

- డివిజన్ల ఏర్పాటుపై అధికారులకు క్లారిటీ లేదు..
- ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం
- రియల్ ఎస్టేట్ రంగం కుదేలు..
- నీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం
- రేవంత్ సర్కార్‌పై రామచందర్‌రావు ధ్వజం



ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. ఈరోజు (మంగళవారం) కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. కేసీఆర్ హయాంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారని ఆరోపించారు.

వార్త 2లో

### మహిళల ఉన్నతే

# తెలంగాణ ప్రగతి

- మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నాం
- మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుంది
- జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం ఆర్టీసీ బస్సులు అందజేస్తారు
- సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం
- మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క



మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నామని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని పేర్కొన్నారు. ఈరోజు (మంగళవారం) బంజారాహిల్స్‌లో సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సులు అందజేస్తారని తెలిపారు. మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను రేపు (బుధవారం) డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

వార్త 2లో

## తండాలకు వచ్చి కాంగ్రెస్సోళ్లు మాయ మాటలు చెప్పారు: హరీష్ రావు



హైదరాబాద్:

సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లంబాడీలను పట్టించుకోలేదని బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. మాజీ సిఎం కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తండాలను గ్రామపంచాయితీలు చేశారని అన్నారు. ఇందిరాపార్క్ దగ్గర లంబాడా పోరాట హక్కుల పోరాట సమితి మహాధర్నా జరిగింది. హరీష్ రావు పాల్గొన్న సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఇదే ఇందిరాపార్క్ దగ్గర తెలంగాణ రాకముందు చాలా ధర్నాలు అయ్యాయని, హమారా తండామే, హమారే రాజ్ కోసం పోరాటం చేశారని తెలియజేశారు. ఏండ్ల తరబడి పోరాటం చేశారని, అనేక సార్లు తాను ధర్నాలో పాల్గొన్నానని, 3వేల తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత కెసిఆర్ ది అని కొనియాడారు. కాదని.. లంబాడాల ఆత్మగౌరవ పోరాటం అని హరీష్ రావు పేర్కొన్నారు.



2

## అన్నా డీఎంకేలో ఆగని తిరుగుబాటు.. మరో ఎమ్మెల్యే రాజీనామా

### నాయకత్వ మార్పుపై అధిష్ఠానం సమన్లు..

# ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్



2

కర్ణాటకలో నాయకత్వ మార్పు అవకాశాలపై ఊహాగానాల నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆయన డిప్యూటీ డీకే శివకుమార్ ఢిల్లీ చేరుకున్నారు. పార్టీ అధిష్ఠానం సైతం నాయకత్వ మార్పుపై ఇంతవరకూ పెదవి విప్పనప్పటికీ దీనిపై చర్చించేందుకు సీనియర్ నేతలిద్దరినీ ఢిల్లీకి రావాల్సిందిగా పిలిచింది.

# యురేనియంను అమెరికాకు అప్పగించాలి లేదా నాశనం చేయాలి..

## ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్..

అన్వేషనేత్రం ప్రతినిధి

అమెరికా–ఇరాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చల్లో అణు కార్యక్రమం కీలకాంశంగా మారింది. శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవాలని అమెరికా కోరుతుండగా, అందుకు ఇరాన్ పూర్తిగా అంగీకరించడం లేదు. తాజాగా ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వద్ద ఉన్న అధికంగా శుద్ధి చేసిన యురేనియంను అమెరికాకు అప్పగించాలని, లేదంటే అంతర్జాతీయ పర్యవేక్షణలో పూర్తిగా ధ్వంసం చేయాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమం ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశముందని ట్రంప్ హెచ్చరించారు. అధిక శుద్ధి చేసిన యురేనియం ద్వారా అణ్వాయుధాల తయారీ సాధ్యమవుతుందని, అందుకే దీనిపై కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. అమెరికా జాతీయ భద్రతను కాపాడేందుకు అవసరమైతే మరింత కఠిన నిర్ణయాలు తీసుకుం టామని కూడా చెప్పారు. కాగా, తమ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి ఇరాన్ అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి. తాము అణ్వాయుధం కోసం వెంపర్లాడడం లేదని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఇటీవల వ్యాఖ్యానించారు. తాజాగా, ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ఇరాన్ ఎలా స్పందిస్తుందో చూడాలి.



## లొంగిపోయిన మావోయిస్టు దంపతులు.. చెక్కులు అందజేసిన డీజీపీ

### దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో

### మీరు లొంగిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మావోయిస్టు పార్టీలో పసునూరి నరహరి అలియాస్ సంతోష్ కీలక పాత్ర పోషించారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నాలుగున్నర దశాబ్దాలుగా ఆ పార్టీలో ఆయన ముఖ్య భూమిక పోషించారని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాల యంలో మీడియా ఎదుట నరహరితోపాటు ఆయన భార్య ధనమ్మను పోలీసులు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. అందులో తెలంగాణాకి చెందిన వారు ముగ్గురు,




ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఒకరు, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు 15, జార్ఖండ్ 13, ఒడిశాకు చెందిన 15 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని వివరించారు. 2024 నుండి ఇప్పటి వరకు 822 మంది మావోయిస్టులు లొంగిపోయారని పేర్కొన్నారు. వీరంతా మొత్తం 334 ఆయుధాలతో తెలంగాణా పోలీసులు ఎదుట లొంగిపోయారని చెప్పారు. ఇక తెలంగాణా పోలీసులు ముందు లొంగిపోయిన ఒడిశాకి చెందిన మావోయిస్టులను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించామని పేర్కొన్నారు. మన రాష్ట్రానికి చెందిన మావోయిస్టులను త్వరలో వారి గ్రాం తాలకు వెళ్లి స్వయంగా కలుస్తానని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. తెలంగాణాకు చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పాళ్ల లక్షణరావు అలియాస్ గణపతితోపాటు జాడే రత్న బాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు లొంగిపోవాలని ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. మీరు లొంగిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్‌తోపాటు సదుపాయాలు కల్పిస్తామని అజ్ఞాతంతో ఉన్న మావోయిస్టులకు డీజీపీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మే 12వ తేదీన పోలీసుల ఎదుట నరహరి, ఆయన భార్య లొంగిపోయారు. వారిని ఈ రోజు మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. 2026, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఈ సందర్భంగా వందల సంఖ్యలో మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. అలాగే పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు నిరంతరాయంగా చేపట్టిన కూంబింగ్ కారణంగా భారీ సంఖ్యలో మావోయిస్టులు మరణించారు. ఇక ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం ప్రకటించిన రివార్డు లు అందజేశారు. దీంతో దేశంలో దాదాపుగా మావోయిస్టు పార్టీ ప్రాబల్యం దాదాపుగా తగ్గిపోయింది.

## హైదరాబాద్‌లో కొత్తగా మరో జీసీసీ కేంద్రం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

నగరంలో కొత్తగా మరో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్(జీసీసీ) కేంద్రం ఏర్పాటు కానుంది. రీజెనరాన్.. తొలి విదేశీ జీసీసీకి తెలంగాణ ఎంపిక అయింది. మంగళవారం హైదరాబాద్‌లో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో రీజెనరాన్ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వీరి మధ్య ఒప్పందం ఖరారైంది. హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా రీజెనరాన్ అభివృద్ధి చేయనుంది. క్లినికల్ ట్రయల్స్, ఏఐ, డేటా సైన్స్ సేవలను జీసీసీ అందించనుంది. దీంతో తెలంగాణలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల సంఖ్య 450కి చేరనుంది. జీసీసీల కేంద్రంగా దేశంలో హైదరాబాద్ రెండో స్థానంలో నిలిచింది. దీని ద్వారా బయోటెక్, ఏఐ రంగాల్లో హైదరాబాద్‌కు ఆదరణ పెరుగుతున్నట్లు స్పష్టమవుతోంది. జీనోమ్ వ్యాలీ విస్తరణతో లైఫ్ సైన్సెస్‌కు మరింత బలం చేకూరనుంది. గ్రీన్ ఫార్మా సిటీతో కొత్త పెట్టుబడులకు ఊతం ఇచ్చినట్లు అవుతోంది. రీజెనరాన్ జీసీసీ ఏర్పాటుతో భారీగా ఉద్యోగావకాశాలు రానున్నాయి. రీజెనరాన్ పెట్టుబడితో తెలంగాణ ప్రతిష్ఠను మరింత పెంచినట్లు అయింది.

## మజ్లిస్ ఒత్తిడితో జీహెచ్‌ఎంసీని మూడు ముక్కలు చేశారు..

### డివిజన్ల ఏర్పాటుపై అధికారులకు క్లారిటీ లేదు..

### ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం

### రియల్ ఎస్టేట్ రంగం కుదేలు..

### నీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం

### రేవంత్ సర్కార్‌పై రామచందర్‌రావు ధ్వజం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. ఈరోజు (మంగళవారం) కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. కేసీఆర్ హయాంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా హైదరాబాద్‌లోని పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు.

**డివిజన్ల ఏర్పాటుపై అధికారులకు క్లారిటీ లేదు..**

మజ్లిస్ ఒత్తిడితో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని రామచందర్‌రావు దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో డివిజన్ల ఏర్పాటుపై ఇప్పటికీ అధికారులకు ఒక క్లారిటీ లేదని చెప్పారు. హైదరాబాద్ నగరంలో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు నీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ప్రజాసమస్యలను కాంగ్రెస్ నేతలు పక్కదారి పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్‌కు మజ్లిస్ ముఖ్యం కానీ, హైదరాబాద్ ప్రజలు ముఖ్యం కాదని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో కాలుష్య నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు.

**రియల్ ఎస్టేట్ రంగం కుదేలు..**

కేసీఆర్ హయాంలో రియల్ ఎస్టేట్ పేరుతో జేబులు నింపుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందని అన్నారు. భాగ్యనగరంలో చిన్న వాన పడితే.. నగరం మునిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి

### మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నాం

### మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుంది

### జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం ఆర్టీసీ బస్సులు అందజేస్తారు

### సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం

### మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నామని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని పేర్కొన్నారు. ఈరోజు (మంగళవారం) బంజాం –హిల్స్‌లో సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సులు అందజేస్తారని తెలిపారు. మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను రేపు (బుధవారం) డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క వ్యాఖ్యా నించారు. వర్కింగ్ ఉమెన్స్ భద్రత తమ ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గ్రామీణ మహిళలకు హైదరాబాద్‌లో సురక్షిత వసతి కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకు ప్రత్యేక సదు పాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. మహిళల భద్రత, వారి గౌరవానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ పరిమితి పెంచుతున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ కోసమే బీజేపీ రైతు యాత్ర: ప్రభుత్వ విప్ వేముల వీరేశం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీజేపీ నాయకులు చేపట్టిన రైతు యాత్రపై ప్రభుత్వ విప్ వేముల వీరేశం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈరోజు(మంగళవారం) సీఎల్పీ మీడియా హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు చేసేది దద్దమ్మల యాత్ర అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ నాయకులు డ్రామా చేస్తున్నారని.. యాత్రలు చేసే వాళ్లు వస్తుంటారు, పోతుంటారని అన్నారు. బీఆర్ఎస్ చేసిన దుర్మార్గాల వల్లే ఈ సమస్యలు తలెత్తాయని విమర్శించారు. బీఆర్ఎస్ కోసమే వాళ్ల బీ–టీమ్ బీజేపీ రైతు యాత్ర చేస్తోందని వేముల వీరేశం ఆరోపించారు. 'మీ ప్రోగ్రెస్ కార్డులో మోదీ అటెండెన్స్ కోసమే బీజేపీ ఈ యాత్ర చేస్తోంది' అని ప్రభుత్వ విప్ వ్యాఖ్యానించారు. ధాన్యాన్ని ప్రధాని మోదీతో కొనిస్తామని బీజేపీ నేతలు చెప్పాలని.. ప్రతి గింజను కొనమని ప్రధానిని ఒప్పించాలని సవాల్ విసిరారు. దేశంలో చేతకాని ప్రభుత్వం ఉందని.. ఏమీ చేయలేని బీజేపీ నేతలు పనీపాట లేక యాత్రలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. రైతు వ్యతిరేక పార్టీ బీజేపీ అని అన్నారు. రైతులకు వచ్చిన ఇబ్బందులకు కారణం మేమే అని బీజేపీ నేతలు చెప్పాలన్నారు. రైతుల దగ్గరికి వెళ్లిన బీజేపీ నేతలు.. వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వంతో ఎలాంటి ఇబ్బంది ఉండదని.. రైతులు పండించిన చివరి గింజ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొంటుందని ప్రభుత్వ విప్ వేముల వీరేశం స్పష్టం చేశారు.



## అన్నాడీఎంకేలో ఆగని తిరుగుబాటు.. మరో ఎమ్మెల్యే రాజీనామా

చెన్నై: అన్వేషనేత్రం ప్రతినిధి

అన్నాడీఎంకేకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ పార్టీకి మరో ఎమ్మెల్యే మంగళవారంనాడు రాజీనామా చేశారు. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీకి రాజీనామా చేయగా, అంబసముద్ర ఎమ్మెల్యే డాక్టర్ ఎసాక్కి సుబయా తాజాగా తన రాజీనామా పత్రాన్ని అసెంబ్లీ స్పీకర్ ప్రభాకర్‌కు సమర్పించారు. తొలుత నిబంధనలకు అనుగుణంగా లేదని ఆయన రాజీనామాను స్పీకర్ తోసి పుచ్చారు. దాంతో టైపింగ్ చేసిన లేఖకు బదులుగా లిఖిత పూర్వక రాజీనామా పత్రాన్ని స్పీకర్‌కు సుబయా సమర్పించడంతో స్పీకర్ అనుమతించారు. ముఖ్య మంత్రి విజయ్ టీవీకేలో సుబయా చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈనెల 13న అసెంబ్లీలో బలపరీక్ష సందర్భంగా మాజీ మంత్రులు సీవీ షణ్ముగం, ఎస్.పి.వేలుమణి సారథ్యంలోని పలువురు తిరుగుబాటు ఎమ్మెల్యేలు పార్టీ విప్‌ను ధిక్కరించి టీవీకే ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేశారు. వీరిలో సుబయా కూడా ఉన్నారు. ఇప్పటికే షణ్ముగం, వేలుమణి వర్గంలోని ముగ్గురు ఎమ్మెల్యేలు మరగతం కుమరవేల్, పి.సత్యభామ, ఎస్.జయకుమార్ అన్నాడీఎంకేకు రాజీనామా చేశారు. ఆ వెంటనే టీవీకే నేత, మంత్రి ఆధవ్ అర్జున్ సమక్షంలో ఆ పార్టీలో చేరిపోయారు. ఇది జరిగిన కొద్ది గంటలకే సుబయా సైతం అన్నాడీఎంకే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ముందుగా రాజీనామా చేసిన ముగ్గురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేలకు వారి నియోజకవర్గాల నుంచే టీవీకే టిక్కెట్ ఇచ్చే అవకాశాలున్నాయని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## నాయకత్వ మార్పుపై అధిష్ఠానం సమన్లు.. ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్

న్యూఢిల్లీ: కర్ణాటకలో నాయకత్వ మార్పు అవకాశాలపై ఊహాగానాల నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆయన డిప్యూటీ డీకే శివకుమార్ ఢిల్లీ చేరుకున్నారు. పార్టీ అధిష్ఠానం సైతం నాయకత్వ మార్పుపై ఇంతవరకూ పెదవి విప్పనప్పటికీ దీనిపై చర్చించేందుకు సీనియర్ నేతలిద్దరినీ ఢిల్లీకి రావాల్సిందిగా పిలిచింది. ఈ అంశాన్ని పరిష్కరించి, పార్టీలో ఇరు వర్గాల మధ్య అంతర్గాత పోరుకు తెరదించాలని అధిష్ఠానం భావిస్తున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. అధిష్ఠానం పిలుపు మేరకు ఇందిరా భవన్ ప్రధాన కార్యాలయానికి నేతలిద్దరూ మంగళవారంనాడు చేరుకున్నారు. అయితే కార్యాలయం వెలుపల మీడియా మందు చర్చల అంశంపై నాయకులిరువురూ పెదవి విప్పలేదు. నాయకత్వ మార్పు అవకాశాలపై సిద్ధరామయ్యను అడిగినప్పుడు 'ఆ మాట ఎప్పుడూ వినిపిస్తూనే ఉంది కదా' అంటూ సమాధానం దాటవేశారు. కొద్దికాలంలో కర్ణాటక రాజకీయాల్లో తలెత్తిన ప్రతిష్టంభనకు తెరదించేందుకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, పార్టీ ప్రతినిధి రణ్‌దీప్ సూర్జేవాలా ఇందిరా భవన్‌కు చేరుకున్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సన్నిహితు లుగా పేరున్న సతీష్ జార్కిహోలి, జి.పరమేశ్వర, హెచ్‌సీ మహదేవప్ప సహా పలువురు మంత్రులు హస్తినకు చేరుకోవడంతో నాయకత్వ మార్పు అంశం మరోసారి ఊపందుకుంది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మే 20వ తేదీతో మూడేళ్ల పాలన పూర్తి చేసుకోవడంతో నాయకత్వ మార్పు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. పార్టీ నాయకత్వం ఢిల్లీకి తనను ఆహ్వానించిందని, అయితే ఎజెండా తెలియదని సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ సోమవారంనాడు ధ్రువీకరించారు. 'మంగళవారం మధ్యాహ్నం 11 గంటలకు సమావేశం ఉంది. సబ్జెక్ట్ ఏమిటనేది తెలియదు. కేసీ వేణుగోపాల్ ఫోను చేసి తేదీ, సమయం చెప్పారు' అని వెల్లడించారు. తనను పిలిస్తే ఢిల్లీ వెళ్తానని తొలుత చెప్పిన డీకే శివకుమార్ సైతం ఆ తర్వాత ఢిల్లీకి వెళ్తున్నట్టు ధ్రువీకరించారు. నాయకత్వ మార్పుపై అడిగినప్పుడు 'దాని గురించి తెలియదు, దానిపై వ్యాఖ్యానించ లేను. అది నాపని కాదు' అని ముక్తసరిగా సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ 2023లో కర్ణాటకలో అధికారం చేపట్టినప్పటి నుంచి శివకుమార్‌కు పదోన్నతిపై పలుమార్లు ఆయన వర్గం నేతలు డిమాండ్ చేస్తూ వచ్చారు. అధికారం పంపకాలపై ముఖ్యమంత్రి ఎన్నికకు ముందే ఒక అవగాహన ఉందని నేతలు చెబుతున్నారు. అయితే సిద్ధరామయ్య ఆ వాదనలను తోసిపుచ్చారు. ఐదేళ్లూ తాను అధికారంలో ఉంటానని, అయితే పార్టీ నిర్ణయానికి తాను, శివకుమార్ కట్టుబడి ఉంటామని పలుమార్లు చెప్పారు. కాగా, కర్ణాటక నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలకు త్వరలో ఎన్నికలు జరుగనున్నందున దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం తాజా సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. నాలుగు సీట్లలో మూడు సీట్లను కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉంది.

# దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకులు

గౌరవనీయులు ప్రియతమ నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారు






ప్రత్యేక ఆహ్వానితులు -- చీఫ్ గెస్ట్ గా పాల్గొన్న జాతీయ దళిత విభాగం మహాసభ ఘన విజయం జాతీయ దళిత విభాగం అధ్యక్షులు గౌరవనీయులు రాజేంద్రప్రసాద్ గౌతమ్ గారి ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి జిల్లా అధ్యక్షుల సమావేశం అత్యంత వైభవంగా జరిగింది. ఈ మహాసభకు దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, దళిత బహుజనుల ఆశాజ్యోతి గౌరవనీయులు శ్రీ రాహుల్ గాంధీ గారు ప్రత్యేక ఆహ్వానితులు, చీఫ్ గెస్ట్ గా పాల్గొని సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గారు మాట్లాడుతూ దేశ చరిత్రలో దళితుల గౌరవం, హక్కులు, జీవనోన్నతి కోసం నిరంతరం పోరాడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీనే అని స్పష్టం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, సమాన హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ దళితుల పక్షాన నిలబడుతుందని దేశవ్యాప్తంగా బలమైన సందేశం ఇచ్చారు. భారతీయ జనతా పార్టీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై జరుగుతున్న దాడులు, అన్యాయాలు, వివక్షపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ దళితుల ఐక్యతతోనే సామాజిక మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల కోఆర్డినేటర్ గౌరవనీయులు కొప్పుల రాజు గారు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు, తెలంగాణ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి హెచ్ఆర్ మోహన్ గారు మరియు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి హెచ్ఆర్ మోహన్ గారు మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవం కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త దళిత సమాజ అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని కృషి చేయాలని పిలుపునిచ్చారు. దళితుల రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకులందరూ సంకల్పం వ్యక్తం చేశారు.

# హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

ఫ్రీ జాబ్ మేళా -- 2026
తేదీ: 29-05-2026 శుక్రవారం
స్థలం: శ్రీ సోమేశ్వర కళ్యాణ మండపం
10వ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అర్హత కలిగిన అభ్యర్థులు పాల్గొనవచ్చు





ఫ్రెషర్స్ ఒ అనుభవం ఉన్న వారికి అవకాశాలు
ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు
పోస్టర్‌లో ఉన్నాౠ= జశీఎవ స్కాన్ చేసి వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోండి.
మీ భవిష్యత్తుకు ఇది ఒక మంచి అవకాశం!
ఈ అవకాశాన్ని ప్రతి నిరుద్యోగ యువత వినియోగించుకోవాలి.




# గోళ్ళ రమేష్

అన్వేషనేత్రం ఎడిటర్
సీనియర్ జర్నలిస్ట్ లీడర్











# ఘనంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా సమావేశం

ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ విద్యార్థి జీూజ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి.అధిక సంఖ్యలో హాజరైన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు.తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి రడం సురేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో డాక్టర్. పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని, అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం




సాధించామన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఉద్యమకారుల త్యాగాలకు తగిన గుర్తింపు రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తాం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయడం కోసం కేకే ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించిందన్నారు.ఈ కమిటీ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు న్యాయం చేసేలా మనం అందరం ఒక ఉద్యమ కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు.జూన్ 21వ తేదీన హైదరాబాద్ లో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం భారీ ఎత్తున ఏర్పాటు చేసుత్తున్నామన్నారు.తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులందరూ తప్పకుండా స్వచ్ఛందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఖం కృష్ణా రావు గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల పోరాట ఫలితంగానే సోనియా గాంధీ గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రకటన చేసిందన్నారు. ఆ కృతజ్ఞతతోనే నేడు తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తెలంగాణ లో పట్టం కట్టారన్నారు. ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారుడికి న్యాయం జరిగే వరకు పోరాడుదాం అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ సీనియర్ ఉద్యమకారులు డోకుపర్తి. సుబ్బారావు, పగడాల నరేందర్, పొనుగోటి సంపత్, నందిగామ రాజ్ కుమార్, లింగనబోయిన సతీష్, చీకటి కార్తీక్, పమ్మి రవి, పాలకుర్తి. కృష్ణ, బత్తిని మధు గౌడ్, భూక్యా నాగేశ్వర రావు,కోడిరెక్క ఉమా శంకర్,బొబ్బిల్ల భరత్ చంద్ర,దరిపల్లి వీర బాబు,చౌహాన్, 1969 ఉద్యమకారులు వీణ ఖాసీం, రమా దేవి,బొడ్డు గ్లోరీ, కొరివి ధన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ప్రమాణ స్వీకారమా?.. పట్టాభిషేకమా?




ఎన్నికల్లో గెలిచినవారిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించి వారితో ప్రమాణ స్వీకారం చేయించడం మన రాజ్యాంగ ప్రతినిధుల విధి. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటుకు ప్రధాని రాష్ట్రపతి అధికారిక నివాసానికి వెళ్లి ప్రమాణ స్వీకారం చేస్తారు. రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి రాజ్‌భవన్‌కి వెళ్లి ఆయన చేత బాధ్యతలు స్వీకరిస్తారు. ఆ తర్వాత మంత్రుల, చట్ట సభ్యుల ప్రమాణాలు కూడా జరుగుతాయి. రాజ్యాంగంలోని 3వ షెడ్యూల్ లో ఉన్నదున్నట్లుగా చెప్పి ఈ ప్రమాణం చేయాలి. సాధారణంగా ప్రజా ప్రతినిధులు రాష్ట్రపతి భవన్ లేదా రాజ్‌భవన్‌కి వెళ్లి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాన మంత్రులు పండిత నెహ్రూ మొదలు మన్‌మోహన్ సింగ్ రాష్ట్రపతి భవన్ లోని దర్బార్ హాల్ లో నాలుగు గోడల మధ్య తమ ప్రమాణాలు చేశారు. ఆ సంప్రదాయానికి భిన్నంగా ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారోత్సవం మూడు సార్లు రాష్ట్రపతి భవన్ లో విశాలమైన ఫోర్ కోర్ట్ లో జరిగింది. వేల మంది అతిథులు, విదేశీ ఆహ్వానితులకు అక్కడ సౌకర్యవంతంగా ఉంటుందని వేదిక మార్చబడింది. కూడా తమ పదవీ స్వీకారం రంగ రంగ వైభవంగా జరగాలని కోరుకునేవారు భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మధ్య దేశంలో 5 రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు జరిగి కొత్త ముఖ్యమంత్రులు వచ్చారు. పాండిచ్చేరిలో మళ్ళీ సిఎం పదవిని అందుకున్న ఎన్ రంగస్వామి గవర్నర్ నివాసంలోనే ప్రమాణ స్వీకారం చేశారు. మిగతా నలుగురు ముఖ్యమంత్రులు తమ రాజధానిలోని ప్రముఖ బహిరంగ ప్రదేశాల్లో తమ ప్రమాణ స్వీకారాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. తమిళనాడు కొత్త ముఖ్యమంత్రి విజయ్ ప్రమాణ స్వీకారం మే 10 న చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇన్‌డోర్ స్టేడియంలో జరిగింది. వివిధ క్రీడలకు కేంద్రమైన ఈ స్టేడియం లో 40 వేల మంది కూర్చునే సదుపాయం ఉంది. తమిళనాడులో ఒక ముఖ్యమంత్రి ఆ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేయడం ఇదే మొదటిసారి. మిగతా అందరూ రాజ్‌భవన్‌కు వెళ్ళినవారే. ప్రమాణ స్వీకారం మొదలు చేస్తూ 'నేను' అని గవర్నర్ అనగానే విజయ్ పిడికిలి బిగించి తమిళంలో తన సొంత శపథం ఆరంభించారు. మధ్యలో గవర్నర్ కలుగజేసుకొని ముందు ఈ పత్రాన్ని చదవమని సూచించారు. ఒక నటుడిగా అభిమానుల, యువత, కుటుంబ సభ్యుల ముందు ప్రమాణం చేయాలన్న సరదా అలా కట్టలు తెంచుకుంది. తన ప్రమాణ స్వీకార సభకు అయ్యే మొత్తం ఖర్చును తన పార్టీయే భరిస్తుందని విజయ్ అన్నారు. ఆ విషయం బయటికి రావాల్సిన అవసరం ఉంది. రూ. 620 కోట్ల ఆస్తికి వారసుడైన విజయ్‌కి ఈ భారీ ఉత్సవ ఖర్చు చిన్నదే అయినా పేదల పక్షాన పని చేస్తానన్న ఆయన ఆ డబ్బును కూడా పేదలకే వినియోగిస్తే చిత్తశుద్ధి తెలిసేది. సద్విమర్శలే ప్రజాస్వామ్యానికి బలం 1983 లో ఎన్‌టి రామారావుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రమాణ స్వీకార కార్యక్రమం తొలిసారిగా బహిరంగ ప్రదేశాల్లోకి వచ్చింది. ఎల్‌బి స్టేడియంలో భారీ ప్రజా సందోహం మధ్య ఆయన తన స్టైల్లో ప్రమాణం చేశారు. ఆ తర్వాత మర్రి చెన్నారెడ్డి నిజాం కాలేజీ గ్రౌండ్స్ లో ఈ ఉత్సవాన్ని చేపట్టారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా ఎల్‌బి స్టేడియం నే ఎంచుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రులుగా పని చేసిన చంద్రబాబు నాయుడు, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ఎలాంటి హంగామా లేకుండా రాజ్‌భవన్‌లోనే ప్రమాణాలు చేశారు. 2014లో తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా కె చంద్రశేఖర్‌రావు కూడా రెండుమార్లు రాజ్‌భవన్‌లో మామూలు పద్ధతిలోనే తమ పదవిని చేపట్టడం గమనార్హం. రేవంత్‌రెడ్డి రాకతో ప్రమాణ స్వీకారం కార్యక్రమం మళ్ళీ ఎల్‌బి స్టేడియంకి మారింది. నైపుణ్యాలను అందిపుచ్చుకుంటేనే అందలం ఒక అధికారిక పద్ధతిలో జరగవలసిన ప్రమాణ స్వీకార కార్యక్రమం భారీ బహిరంగ సభలా మారడం అవసరమా అనేది చర్చనీయాంశమే. రాజ్యాంగ పదవిలో ఉన్న రాష్ట్రపతిని లేదా గవర్నర్ ని తమ ఇష్టమైన చోటికి రప్పించడం ఎంతవరకు సబబు? ప్రమాణ స్వీకార ఉత్సవాలు నేతల ఇష్టానుసారంగా ఇలా వైభవంగా జరిగితే ఖర్చు తడిసి మోపెడౌతుంది. దీనిని ఎవరు భరిస్తారు అనే ప్రశ్నకు సరైన సమాధానం దొరకదు. పత్రికా ప్రకటనలు, వేదిక ఏర్పాట్లు, సౌండ్ సిస్టమ్, సభికులకు సదుపాయాలు, భద్రత, అంబులెన్సులు, బయటి అతిథులకు, ఆహ్వానితులకు నివాస ఏర్పాట్లు.. ఇలాంటివి అన్ని కనీసంగా ప్రభుత్వ ఖర్చులతో ఏర్పాటు చేయక తప్పదు. మైదానం నిండా భారీ కటౌట్లు, ఊరంతా ఫ్లెక్సీలు, ప్రజల సేకరణ, భోజనాల ఏర్పాట్లు, వాహనాల కిరాయి ఇవన్నీ పార్టీ భరించాలి. ఈ లెక్కన ప్రభుత్వంపై కోట్లలో భారం పడక తప్పదు. పార్టీ పెట్టాల్సిన ఖర్చు ప్రభుత్వ ఖాతాలో పడకున్నా కూడా ఏదో రూపంలో అది కూడా ప్రజలపై పడే భారమే. 2022లో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ప్రమాణ స్వీకారం ఖర్చు వివరాలు కావాలని స్థానిక సామాజిక కార్యకర్త ఆర్‌టిఐ ద్వారా వివరాలు సేకరించారు. సంబంధిత శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం 20 నిమిషాల కార్యక్రమానికి రూ. 5 కోట్ల 59 లక్షలు ఖర్చుల అయ్యాయి. అందులో డెకరేషన్‌కే రూ. 1 కోటి 64 లక్షలు, 10 వేల మందికి భోజనాలకు రూ. 58 లక్షలు అయ్యాయట. దీని ఆధారంగా మన ముఖ్యమంత్రుల ప్రమాణాల హంగామా వల్ల ప్రభుత్వంపై, ప్రజలపై ఎంత భారం పడుతుందో ఊహించవచ్చు. రాబోయే ఎన్నికలకు ముందే ఈ దుబారాను అరికడతామని మన నేతలతో ప్రజలు ప్రమాణం చేయించవసిన అవసరం ఎంతో ఉంది.

# ఫుడ్ డెలివరీ సంస్థలపై హొటల్ యజమానుల ఉద్యమం

చెన్నై : తమిళనాడులోని హొటళ్ల యజమానులు ఆహార డెలివరీ సంస్థలపై తిరుగుబాటు మొదలుపెట్టారు. పెద్ద కంపెనీ డెలివరీ యాప్‌లకు స్వస్తి పలుకుతున్నారు. రాష్ట్రంలో ఇది ఉద్యమంగా మొదలైందని, రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాపితమవుతుందని హౌటల్ యజమానుల సంఘాలు ప్రకటిస్తున్నాయి. నామక్కల్ జిల్లాలో మొదలైన ఈ విప్లవం ఇప్పుడు కడలూరు జిల్లాకు వ్యాపించింది. మరిన్ని జిల్లాల్లోని హౌటల్ యజమానుల సంఘాలు ఈ విషయమై చర్చలు నిర్వహిస్తున్నాయి.

మా మనుగడకు ఇబ్బంది : హొటల్ యాజమాన్యాలు

జొమాటో, స్విగ్గీ లాంటి ఫుడ్ డెలివరీ యాప్‌లు భారీ మొత్తంలో కమిషన్లు తీసుకుంటాయని హొటల్ యజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. తమ ప్రమేయం లేకుండా ఏకపక్షంగా డిస్కౌంట్లు ఇస్తూ తమ మనుగడకు ఇబ్బందిగా మారుతున్నారని చెబుతున్నాయి. వారి సొంత చూసుకుంటూ హొటళ్ల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, చాలాసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన రావడంలేదని వాపోయాయి. పెద్ద డెలివరీ యాప్‌లు 30-35 శాతం కమిషన్లతో పాటు జీఎస్టీలను తమ నుంచి వసూలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాయి. నగరాలతో పోల్చితే ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో నైపుణ్యమైన వంట మాస్టర్లున్నారని, యజమానులున్నారని సంఘ సభ్యులు చెబుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంతో పెద్ద డెలివరీ సంస్థల ఒప్పంద పత్రాల్ని చదవకుండానే సంతకాలు చేసేశారని ఆరోపిస్తున్నారు. ఫలితంగా చాలాచోట్ల హొటళ్లు నష్టాలతో నడుస్తూ తప్పనిసరి పరిస్థితుల్లో ఆ డెలివరీ యాప్‌లను బహిష్కరిస్తున్నట్లు వివరించారు.

జారోజ్ వైపు ఆసక్తి

కడలూరు జిల్లా చిదంబరంవాసి రామ్‌ప్రసాద్ రూపొందించిన 'జారోజ్' యాప్ మీద ఇప్పుడు హొటల్ యజమానుల సంఘాలు ఆసక్తి చూపిస్తున్నాయి. నెలకు పెద్ద రెస్టారెంట్లకు రూ.3 వేలు, చిన్న రెస్టారెంట్లకు, బేకరీలకు రూ.1500, దీనికి అదనంగా జీఎస్టీతో వచ్చిన స్థానిక యాప్‌ను వారు ఎంచుకున్నారు. దీంతో గత కొన్ని నెలలుగా 50 ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో 5 వేల హొటళ్ల నుంచి 8 లక్షల మందికి సేవలందిస్తోంది.

ఈ ఉద్యమం మొదట కేరళలో మొదలైంది..

హొటల్ యజమాన్యాలు పెద్ద డెలివరీ యాప్‌లను బహిష్కరించడం ఇదేం తొలిసారి కాదు. కేరళలో ఈ ఉద్యమం మొదలైంది. 2021లో భారీ కమిషన్లను వ్యతిరేకిస్తూ కొచ్చిలోని కొన్ని హొటళ్లు సొంతంగా యాప్‌లను రూపొందించుకున్నాయి. తర్వాత కేరళ హొటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ స్వతహాగా 'రీజోరు' పేరుతో డెలివరీ యాప్‌ను తీసుకొచ్చింది.

### ధరలు తగ్గిస్తున్నాం

ధరలు తగ్గిస్తున్నాం అని నామక్కల్‌లో జారోజ్ యాప్ ప్రారంభ కార్యక్రమంలో స్థానిక హొటల్ యజమానుల సంఘాల సభ్యులు వెల్లడించారు. కమిషన్ కింద రూ.2 నుంచి రూ.30 వేలు పెద్ద డెలివరీ యాప్‌లకు చెల్లించేవాళ్లమని తెలిపారు. ఇప్పుడు 90 శాతం ఆదా అయ్యే మార్గాన్ని ఎంచుకున్నాం అని చెప్పారు. ఆహార ధరలు కూడా తగ్గిస్తున్నామన్నారు. ఇది హొటల్ యజమానులకు, వినియోగదారులకు లాభదాయకంగా ఉందని, అందుకే పెద్ద యాప్‌లను బహిష్కరించాం అని హొటల్ యజమానుల సంఘాల సభ్యులు వివరించారు.

### ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తమవుతుంది

ఈ ఉద్యమం రెండు జిల్లాలకే ఆగిపోవడంలేదనీ, రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాల్లో చర్చలు నడుస్తున్నాయని, త్వరలో కీలక నిర్ణయం వెలువడుతుంది అని అరుళ్ మురుగన్, కార్యదర్శి, నామక్కల్ హొటల్ యజమానుల సంఘం వెల్లడించింది. హొటల్ యజమానులకు, వినియోగదారులకు నష్టం కలిగించే యాప్‌ల చర్యలను తాము వ్యతిరేకిస్తున్నామని వెంకట సుబ్బు, అధ్యక్షులు, కడలూరు జిల్లా హొటల్ యజమానుల సంఘం స్పష్టం చేసింది.

# దేశవ్యాప్తంగా ఎపిలోనే అత్యధిక పెట్రోల్ ధర ..!

అమరావతి :

**దేశంలోని పలు రాష్ట్రాల్లో సోమవారంనాటి పెట్రోల్ ధరలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ రూ.109.46 గా నమోదైంది. ఇది దేశంలోనే అత్యధిక ధర కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం క్రూడాయిల్ కొనుగోళ్లు ఒకే విధంగా ఉన్నప్పటికీ రాష్ట్రాలవారీగా వీటి ధరల్లో ఇంత వ్యత్యాసం ఉండటంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ అధిక ధరలకు ప్రధాన కారణాలుగా ఉన్న పెట్రోల్, డీజిల్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నుల స్వరూపం..!**

## రాష్ట్రాల వారీగా ధరల్లో వ్యత్యాసానికి కారణాలు

ముడి చమురు కొనుగోలు ధర అంతర్జాతీయ మార్కెట్ పై, డాలర్‌తో రూపాయి మారకం విలువపై ఆధారపడి ఉన్నప్పటికీ తుది వినియోగదారునికి చేరే పెట్రోల్ ధర రాష్ట్రాలవారీగా గణనీయంగా మారుతోంది. పెట్రోల్, డీజిల్‌ను వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) పరిధి నుంచి మినహాయించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్)ను విధిస్తున్నాయి. ఈ వ్యాట్ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు అధిక వ్యాట్ విధించడం వల్ల ఇక్కడ పెట్రోల్ ధర దేశంలోనే అత్యధికంగా ఉంది. తెలంగాణ, కేరళ, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా వ్యాట్ అధికంగా ఉండటం వల్ల పెట్రోల్ ధరలు భగ్గుమంటున్నాయి.

## కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినా

కేంద్ర ప్రభుత్వం గతంలో పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్ర వ్యాట్‌ను తగ్గించలేదు. దీని ఫలితంగా కేంద్రం ఇచ్చిన తగ్గింపు ప్రయోజనం వాహనదారులకు పూర్తి స్థాయిలో అందడం లేదు. చమురు రిఫైనరీల నుంచి పెట్రోల్, డీజిల్ రవాణా చేసే దూరాన్ని బట్టి ఖర్చులు కూడా ధరను ప్రభావితం చేస్తాయి. అయినప్పటికీ ప్రధాన వ్యత్యాసానికి కారణం రాష్ట్రాల పన్ను విధానాలేనని తెలుస్తుంది. డీలర్ల కమిషన్ కూడా తుది ధరలో భాగమే. ఇది రిఫైనరీల నుంచి డీలర్లకు ఇంధనాన్ని సరఫరా చేసినందుకుగాను చమురు కంపెనీలు చెల్లిస్తాయి.

## పన్నుల స్వరూపం

పెట్రోల్ తుది ధరలో దాదాపు 50 శాతం నుంచి 60 శాతం వరకు పన్నుల రూపంలోనే ఉంటుంది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వం విధించే పన్నులు

కేంద్ర ప్రభుత్వం లీటరు పెట్రోల్ పై ఒక నిర్ణీత మొత్తం (ఫిక్స్‌డ్ అమౌంట్) లో ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తుంది. ఈ మొత్తాన్ని కేంద్రం తన ఖజానాకు జమ చేసుకుంటుంది. సెస్, స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ పేరుతో కూడా కేంద్రం పన్నులను విధిస్తుంది. వీటిలో చాలా వరకు రాష్ట్రాలతో పంచుకోకుండా కేంద్రమే తీసుకుంటోంది.

రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్నులు

రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ పై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ను విధిస్తున్నాయి. ముఖ్యంగా ఇది డీలర్లకు అమ్మే ధర, కేంద్రం విధించే ఎక్సైజ్ సుంకం, డీలర్ కమిషన్‌తో సహా మొత్తం ధరపై విధిస్తారు. దీని కారణంగా ఇంధనం బేస్ ధర పెరిగితే, రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కూడా పెరుగుతుంది.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ఇండియా, చైనా మధ్య ఇండిగో డైరెక్ట్ విమానాలు

### నవంబర్ 10 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ :




ఇండియా, చైనా మధ్య డైరెక్ట్ విమాన సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో వెల్లడించింది. నవంబర్ 10 నుంచి ఢిల్లీ, గ్వాంగ్‌జౌ మధ్య రోజువారి విమాన సేవలను అందుబాటులోకి తెస్తోన్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఎయిర్‌బస్ ఎ320 విమానాలను ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. కరోనా, ఆ తర్వాత డోక్లామ్ ఆందోళనల సమయంలో ఇరు దేశాల మధ్య డైరెక్ట్ విమానయాన సేవలు పూర్తిగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఇటీవల ప్రధాని మోడీ చైనా పర్యాటన తర్వాత ఇరు దేశాల విదేశాంగ మంత్రిత్వ శాఖలు విమాన సేవల పునరుద్ధరణకు సానుకూల నిర్ణయాన్ని తీసుకున్నాయి.

# రూ.999తో జావాయెజ్డీ ప్రీ బుకింగ్

ముంబయి : ప్రీమియం బైకుల తయారీ కంపెనీ జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ ప్రస్తుత పండగ సీజన్‌లో రూ.999తోనే తమ మోటార్ సైకిళ్లను ప్రీబుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది. జావా లేదా యెజ్డీ మోటార్ సైకిల్‌ను తమ వెబ్‌సైట్‌లో ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చని తెలిపింది. 350 సిసి లోపు ఎనిమిది పెర్ఫార్మెన్స్ క్లాసిక్ మోటార్ సైకిల్స్‌పై జిఎస్‌టిని తగ్గించినట్లు జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శరద్ అగర్వాల్ తెలిపారు. జిఎస్‌టి సవరణ తర్వాత తమ బైకుల ధరలు రూ.1.5 లక్షల నుంచి ప్రారంభవుతున్నాయన్నారు. వీటిపై నాలుగు సంవత్సరాలు లేదా 50వేల కిలోమీటర్ల వరకు వారంటీని అందిస్తున్నామన్నారు.

# ఎంజీయూలో అకాడమిక్ సెనెట్ సమావేశం

## ఫార్మసీ, లా కళాశాలలకు గ్రీన్‌సిగ్నల్

## రూ.40 కోట్లకు పైగా డ్రాఫ్ట్ బడ్జెట్ ఆమోదం

**నల్లగొండ,అన్వేషనేత్రం, మే 26 :**





మంగళవారం: మహాత్మాగాంధీ యూనివర్సిటీ అకాడమిక్ సెనెట్ సమావేశం మంగళవారం విశ్వవిద్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ అభివృద్ధి, నూతన కోర్సులు, సిలబస్ రూపకల్పన, పీహెచ్‌డీ నూతన నిబంధనలు, 2026-27 విద్యాసంవత్సర బడ్జెట్ తదితర కీలక అంశాలపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించి పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు. సమావేశం ప్రారంభానికి ముందు ఇటీవల మృతి చెందిన ఎంజీయూ విద్యావిభాగం డీన్ ప్రొఫెసర్ ఎ.రామకృష్ణకు సెనెట్ సభ్యులు నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఉపకులపతి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో విద్యాబోధన కొనసాగిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను విజయవంతంగా అమలు చేశామని చెప్పారు. హాజరు శాతాన్ని ఆధారంగా చేసుకుని విద్యార్థులకు పరీక్ష ఫీజుల అనుమతులు జారీ చేస్తున్నట్లు వెల్లడించారు.
విద్యార్థుల సౌకర్యార్థం నూతన హాస్టళ్ల నిర్మాణంతో పాటు పరిపాలన భవనం నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచే యూనివర్సిటీలో ఫార్మసీ, లా కళాశాలలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వంతో పాటు ఉన్నత విద్యామండలి ఆదేశాలను అమలు చేస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యూనివర్సిటీ అభివృద్ధిపై తొలి విశ్రాంత ఉపకులపతి ప్రొఫెసర్ గంగాధర్‌రావు, మాజీ వీసీలు కట్టా నర్సింహారెడ్డి, భాగ్యనారాయణ పలు సూచనలు చేశారు. అనంతరం సెనెట్ సభ్యులు వివిధ అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ వై.ప్రశాంతి, సీఓఈ డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి, వివిధ విభాగాల డీన్లు, సెనెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సెనెట్ ఆమోదించిన ముఖ్యాంశాలు బ్యాక్‌లాగ్ యూజీ, పీజీ, బీఈడీ తదితర కోర్సులకు వన్‌టైం పరీక్షల నిర్వహణ ఫార్మసీ, లా నూతన కోర్సులతో పాటు ప్రస్తుత యూజీ, పీజీ కోర్సుల సిలబస్ ఆమోదం నూతన పీహెచ్‌డీ నిబంధనలకు ఆమోదం.. అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదలకు నిర్ణయం
ఎంఏ ఉర్దూ, ఎంఈడీ, ఎంపీఈడీ కోర్సుల ప్రారంభానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని తీర్మానం 2026-27 విద్యాసంవత్సరానికి రూ.40 కోట్లకు పైగా డ్రాఫ్ట్ బడ్జెట్‌కు ఆమోదం విద్యార్థుల భవిష్యత్తుకు అనుగుణంగా చర్యలు విద్యా ప్రమాణాల పెంపు, నూతన కోర్సుల ప్రవేశపెట్టడం, మౌలిక సదుపాయాల విస్తరణతో ఎంజీయూ రాష్ట్రంలో ఆదర్శ విశ్వవిద్యాలయంగా ఎదుగుతోందని సెనెట్ సభ్యులు అభిప్రాయపడ్డారు

## తిరుమలగిరిలో బాలికలకు మహిళ సమాఖ్యల ద్వారా సైకిళ్ల పంపిణీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





**సూర్యాపేట జిల్లా న్యూస్ మే :26 (అన్వేషనేత్రం ):**

తెలంగాణ లొ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మహిళా సాధికారత కోసం మంగళవారం తిరుమలగిరి మండల సమైక్య ఆధ్వర్యంలో 'మహిళా శక్తి' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తిరుమలగిరి మహిళ సమైక్య ఆధ్వర్యంలో స్నేహ సంఘాల బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత బాలికల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. బాలికలకు క్రీడల పట్ల అవగాహన కల్పించడంతో పాటు, సైక్లింగ్ నేర్చుకోవాలనే ఆసక్తి, మక్కువ ఉన్న విద్యార్థినులను ప్రోత్సహించేందుకు ఈ సైకిళ్లను అందజేసినట్లు తెలిపారు. సైక్లింగ్ అనేది శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా, బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఎంతగానో తోడ్పడుతుందని ఆయన అన్నారు. మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు.
కార్యక్రమంలో తిరుమలగిరి తహసిల్దార్ హరి ప్రసాద్, ఎంపీడీవో లాజర్, ఏపిఎం లక్ష్మి సిసి నాగయ్య,ఎమ్మెస్ అధ్యక్షురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ రైతు గోస యాత్ర పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవాలి.




మీరు చేయాల్సిన యాత్ర తెలంగాణలో కాదు, ఢిల్లీలో.... తెలంగాణలో పండించిన ధాన్యం ఎంత? కేంద్రం కొనుగోలు చేసింది ఎంత? అనే విషయాలపై ముందు మీరు సమాధానం చెప్పాలి.గత సంవత్సరం ఇక్కడ పండించిన మొత్తం పంటలను కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో లిఫ్ట్ చేసి ఉంటే నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. రైతులకు మేలు చేయలేని బీజేపీ నేతలు ఇప్పుడు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి మాటలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది.ఈ దేశంలో రైతులను ఎక్కువగా మోసం చేసిన పార్టీ బీజేపీ పార్టీనే . కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతులకు అండగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నాం. హమాలీలు అందుబాటులో లేకపోవడం వల్ల కొంత ఇబ్బంది ఉన్నా, సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నాం.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. అక్కడక్కడా అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేసింది. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.బీజేపీ పార్టీ బీఆర్ఎస్‌కు బీ-టీమ్‌లా పనిచేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోంది. రైతుల పేరుతో పసలేని, పనికిమాలిన యాత్రలు చేయడం మానుకుని రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి.

**తుంగతుర్తి శాసనసభ్యులు గౌ×× శ్రీ మందుల సామేలు**

గారి తేది: 27.05.2026 బుధ వారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.

1. ఉదయం 11.00 గంటలకు నూతన్ కల్ మండలం గుండ్ల సింగారం మధిర ఎడవెల్లి గ్రామంలో సూర్యాపేట -నెమ్మికల్ - దంతాలపల్లి రహదారి వద్ద ( 13) కోట్లతో నిర్మించు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.
2. మధ్యాహ్నం 12.00 గంటకు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ,తిరుమలగిరి యందు అడ్డ గూడూరు (7), జాజిరెడ్డిగూడెం,(6) నాగారం (7) మోత్కూరు (4) శాలిగౌరారం (9)తిరుమలగిరి (15) తుంగతుర్తి (7) నూతన్ కల్ (5) మద్దిరాల (9) మండలాలకు చెందిన జవీ=ఖీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.




ఇట్టి పర్యటన కార్యక్రమాలకు సంబందిత అధికారులు, గ్రామ సర్పంచులు, మండలపార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ాూజూ చైర్మన్లు ,డైరెక్టర్లు, సేవాదళ్,×చీఖజ,చీూఖ×సోషల్ మీడియా , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వీ=ూా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది.

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర
కమిటీ.
.సర్క్యులర్.
విడుదల :-



లి ప్రియమైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులకు రాష్ట్ర నాయకులకు జిల్లా అధ్యక్షులకు నియోజకవర్గ ఇన్చార్జిలకు మండల అధ్యక్షులకు గ్రామ అధ్యక్షులకు మాదిగ మహిళా సమైక్య విభాగానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున ఉద్యమ నమస్కారాలు తెలుపుతూ. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు మేడి పాపన్న గారి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు క్రమశిక్షణతో నిబద్ధతతో నిర్వహించి నూటికి నూరు శాతం విజయం సాధించిన చరిత్ర మనకుంది అయినా ఇంకా సాధించాల్సింది ఎంతో ఉంది ఈ సమాజంలో డబ్బు చదువు ఉన్న ప్రతి వాడు ఉద్యమకారుడు కాలేడు పోరాట స్ఫూర్తి ఉన్నవాడు మాత్రమే జాతి నాయకుడిగా ప్రజా నాయకుడిగా ఉద్యమకారుడుగా గుర్తింపు పొందుతాడు.
అవి అన్ని మనలో ఉన్నాయి కాబట్టే ఏబిసిడి వర్గీకరణ పోరాటంలో 32 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేయగలిగాం విజయం సాధించగలిగాం . మరి ముఖ్యంగా విద్యా హక్కు చట్టం మరియు పేదలకు ఉచిత వైద్యం అందించే వరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాడాల్సిన అవసరం ఉంది. ఇవి సాధించుకోవాలంటే ముందుగా మనం నూతన కమిటీలు గ్రామస్థాయి నిర్మాణాలు పూర్తి చేయగలిగితేనే
మన హక్కులను మనం సాధించుకోగలుగుతాం.
కాబట్టి మిత్రులారా ఉచిత విద్య వైద్యంతో పాటుగా మరికొన్ని ప్రధాన అంశాలతో కరపత్రం ముద్రణ జరుగుతుంది.
వచ్చే నెల మొదటి వారంలో రాష్ట్ర సదస్సు నిర్వహించి కలపత్రం అందజేస్తామని తెలియజేస్తున్నాము సామాజిక ఉద్యమ నమస్కారాలతో...
మేడి పాపన్న మాదిగ. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు.
దళిత రత్న కేదాసి మోహన్ మాదిగ. స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్.
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత. హ్యూమన్ రైట్స్ డిపెండర్ అవార్డు గ్రహీత.
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ.

## మోదీ క్యాబినెట్‌లో కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డీ గంగపురం గారి మార్క్ పనితీరులో దేశంలోనే నంబర్ 1 మంత్రిగా రికార్డ్

కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు దేశవ్యాప్తంగా మంత్రుల పనితీరు మరియు అభివృద్ధి ర్యాంకుల్లో అగ్రస్థానంలో నిలవడం మన తెలుగువారందరికీ గర్వకారణం. ప్రధాని నరేంద్ర మోడీ గారి క్యాబినెట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకున్నందుకు వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్న.ఫైల్స్ క్లియర్ చేయడం, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతమైన అమలు, ప్రజా సేవలో చురుకుదనం వంటి అంశాల్లో కిషన్ రెడ్డి గారు చూపిన అంకితభావానికి ఈ గుర్తింపు నిదర్శనం. వారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాము

డా. రుద్రవరం లింగస్వామి
దీజ్రీ ాజ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి



## తొర్రూరు మండల కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి గారు

తొర్రూరు మండల కేంద్రానికి చెందిన తిరుపతి అజయ్ మహేశ్వరుల నూతన గృహప్రవేశ వేడుకతో పాటు వారి కుమారుడి కేశఖండన కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి గారు.అనంతరం, చర్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ర కరుణాకర్



రెడ్డి గారు ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ స్కిడ్ అయి కిందపడటంతో కాలు ఫ్రాక్చర్ కావడంతో వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి గారు, తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ గారు, మండల నాయకులు వెన్నం సోమి రెడ్డి గారు, పెద్ది ప్రవీణ్ గారు తదితరులు పాల్గొన్నారు.ప్రజల సుఖదుఃఖాల్లో అండగా ఉంటూ, ప్రతి కుటుంబంతో ఆత్మీయ అనుబంధాన్ని కొనసాగిస్తున్న నాయకుడు అనుమాండ్ల తిరుపతి రెడ్డి

## మాటేడు గ్రామంలో అగ్నిప్రమాద బాధిత రైతుకు పరామర్శ

తొర్రూరు మండలం మాటేడు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో మామిడి తోట దగ్ధమై భారీ నష్టం వాటిల్లిన రైతును పరామర్శించేందుకు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి గారు విచ్చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతుతో మాట్లాడి జరిగిన నష్టాన్ని తెలుసుకుని ధైర్యం చెప్పారు.అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మార్వో గారు, హార్టికల్చర్ ఆఫీసర్ గారు మరియు సంబంధిత అధికారులు నష్టం వివరాలను నమోదు చేసి రైతుకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు తగిన న్యాయం జరిగేలా కృషి చేయాలని మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి గారు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి గారు, చర్లపాలెం గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్ గారు, తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి గారు, మాటేడు గ్రామ మాజీ సర్పంచ్ వల్లపు యాకయ్య గారు, చర్లపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి నాగిరెడ్డి గారు, చర్లపాలెం గ్రామ ఉపసర్పంచ్ జీనుగ రవీందర్ రెడ్డి గారు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు బీరెల్లి మహేందర్ రెడ్డి గారు, సోషల్ మీడియా ప్రతినిధి ఎద్దు మహేష్ యాదవ్ గారు తదితర ముఖ్య నాయకులు పాల్గొని బాధిత రైతుకు సంఘీభావం తెలిపారు.రైతులు వ్యవసాయ అవశేషాలను కాల్చకుండా అప్రమత్తంగా ఉండాలని, ఇటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నాయకులు సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత రైతుకు తగిన పరిహారం అందించాలని కోరారు. రైతు కష్టంలో అండగా నిలుస్తూ, అధికారులతో కలిసి బాధిత రైతుకు ధైర్యం చెప్పిన తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి గారి సేవలను స్థానిక రైతులు అభినందించారు.



## రైతు సంక్షేమమే తొలి ప్రాధాన్యం

### ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి:

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**దేవరకొండ/నల్లగొండ,అన్వేషనేత్ర ప్రతినిధి,మే 26:**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాసంగి ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా పూర్తి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులను ఆదేశించారు. దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాగుతున్న ధాన్యం సేకరణ కార్యక్రమంపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని అన్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు రైతన్నకు అండగా ప్రభుత్వం నిలుస్తోందన్నారు. సాగుకు నీరు అందించడం, పండిన ధాన్యానికి మద్దతు ధర కల్పించడం, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం వంటి చర్యలతో రైతు కష్టానికి గౌరవం దక్కుతోందని పేర్కొన్నారు. చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు.ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేదా నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ధాన్యం అమ్మిన వెంటనే గంటల వ్యవధిలోనే వారి ఖాతాల్లో నగదు జమ అవుతోందని తెలిపారు. గతంలో రైతులు చెల్లింపుల కోసం రోజుల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేదని, ప్రస్తుతం పారదర్శకంగా వేగవంతమైన చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు.నెలాఖరు నాటికి నియోజకవర్గ వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ, రవాణా, నిల్వ, చెల్లింపుల ప్రక్రియలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని, ప్రతి ఐకేపీ కేంద్రం, రైస్ మిల్లు వద్ద ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు.యాసంగి ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని రైతుల తరఫున ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో జేసీ శ్రీనివాస్, ఆర్డీవో పద్మప్రియా, డీఎస్పీ శ్రీనివాస్ రావు, డీఎంసీఎస్ రాంపత్తి, డీసీఎస్ఓ వెంకటేశం, డీసీవో (ఎఫ్ఏసీ) మైకల్ జోష్, ఏడి అగ్రికల్చర్ శ్రీలక్ష్మి, పోలీసు సిబ్బంది, తహసీల్దార్లు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో భారీ పోలీసు తనిఖీలు

### 360 ఇళ్ల సోదాలు.. 46 మంది అనుమానితుల గుర్తింపు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ,అన్వేషనేత్రం ప్రతినిధి,మే 26 :**

నల్లగొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు పట్టణంలో భారీ స్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే పట్టణాన్ని అష్టదిగ్బంధనం చేసి, సతీష్‌నగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో పది బృందాలుగా విభజించి విస్తృతంగా సోదాలు చేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అనుమానితుల గుర్తింపు, అక్రమ కార్యకలాపాల అరికట్టడం లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఏడుగురు సీఐలు, 18 మంది ఎస్‌ఐలు, మత్తు పదార్థాలను గుర్తించే ప్రత్యేక శునకం సహా సుమారు 200 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని కాలనీలు, అనుమానిత ప్రాంతాలు, వసతి గృహాలు, అద్దె గదులు, రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టారు. సుమారు 360 ఇళ్లలో సోదాలు నిర్వహించగా 46 మంది అనుమానితులను గుర్తించి వారి వివరాలు సేకరించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన 18 మందిని కూడా గుర్తించారు. వీరిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన 10 మంది, బీహార్‌కు చెందిన నలుగురు, హర్యానాకు చెందిన ఇద్దరు, తమిళనాడు, అస్సాం రాష్ట్రాలకు చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. తనిఖీల్లో ఇద్దరు రౌడీషీటర్లు,




ఐదుగురు గొడవలు సృష్టించే వ్యక్తులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఆరుగురికి గంజాయి పరీక్షలు నిర్వహించగా ఇద్దరు గంజాయి సేవించినట్లు తేలింది. అక్రమంగా నిల్వ ఉంచిన 16 గుట్కా సంచులను స్వాధీనం చేసుకున్నారు. పత్రాలు సక్రమంగా లేని 54 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోరిక్షాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో అధిక శబ్దం చేసే రెండు వాహనాలపై ప్రత్యేక కేసులు నమోదు చేస్తున్నారు. అదనంగా నాలుగు సెల్‌ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా పోలీసు శాఖ వెల్లడించింది.



## ఐదు నెలలుగా జీతాలు రావడం లేదు

### ఆర్డబ్ల్యూఎస్--మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల ఆవేదన



**నల్లగొండ,అన్వేషనేత్రం ప్రతినిధి,మే 26 :**

ఐదు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలంగాణ ఆర్డబ్ల్యూఎస్--మిషన్ భగీరథ మంచినీటి పథకాల కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నల్గొండ జిల్లా పానగల్లు ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. నెలల తరబడి విధులు నిర్వహిస్తున్నప్పటికీ జీతాలు అందక కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. అప్పులు చేసి జీవనం సాగిస్తున్నామని వాపోయారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బకాయి వేతనాలు విడుదల చేయాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరించారు. ధర్నాలో పెద్ద సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్- పట్టా పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు కూడా చేయించుకోవాలి .



**నేరేడుచర్ల:-మే 26 అన్వేషనేత్రం**

యూరియా యాప్ త్వరలో అప్డేట్ అవ్వడం జరుగుతుంది... గత సీజన్లో పట్టా బుక్, ఆధార్ కార్డు ద్వారా యూరియా కొనుగోలు జరిగింది కానీ..... ఈ సీజన్ నుంచి కేవలం ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి తోటి మాత్రమే ఆన్లైన్ బుకింగ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది కావున రైతులు పై విషయాన్ని గమనించి పెండింగ్ ఉన్న రైతులు త్వరగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఖచ్చితంగా చేసుకోగలరు. మంగళవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రత్యేక క్యాంపు ని దాచారం గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నుంచి సహాయ వ్యవసాయ సంచాలకులు రవి, మండల వ్యవసాయ అధికారి జావేద్, వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య, పిఎసిఎస్ చిల్లేపల్లి సిబ్బంది సౌజన్య, గ్రామ సర్పంచి వీరారెడ్డి , రామ్ రెడ్డి , రైతుల పాల్గొన్నారు.

## సర్ సర్వేపై బీజేపీ కార్యకర్తలకు దిశానిర్దేశం

### బీఎల్ఓ-2 గా కార్యకర్తలు పనిచేయాలని సూచన

**నేరేడుచర్ల:-మే 26 అన్వేషనేత్రం**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నరసయ్య గూడెంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో "సర్ సర్వే" పై కార్యకర్తలకు దిశానిర్దేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ....ప్రతి బూత్ పరిధిలో బీఎల్ఓ-2 గా ఒక పార్టీ కార్యకర్తను నియమిస్తున్నట్లు తెలిపారు.బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)తో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు, మార్పులు, చేర్పులు, తొలగింపులపై సర్వే నిర్వహించడంలో బీఎల్ఓ-2లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఓటరు జాబితా ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అలాగే ఇటీవల జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన కడారి ఎల్లయ్య, ఉరిమూళ్ళ రామ్మూర్తి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా ట్రెజరర్ తాళ్ల నరేందర్ రెడ్డి, పట్టణ



ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, గంధం శావయ్య, కార్యదర్శి కాంపల్లి నారాయణరెడ్డి, తాటికొండ పరమేశ్వర్ రెడ్డి, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి , కొప్పు లక్ష్మీనారాయణ, వెన్నం సురేష్, దేవిరెడ్డి నాగిరెడ్డి, కాల్వ సైదులు , బుస్సా విమల, చేపూరి కృష్ణవేణి మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఐదవ రోజు వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం మజ్జిగ కూల్ వాటర్ బాటిల్ పంపిణీ కార్యక్రమం



**నేరేడుచర్ల:-మే 26 అన్వేషనేత్రం**

5వరోజు వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం దగ్గర మజ్జిగ పెరుగన్నం కూల్ వాటర్ పంపిణిచైయనైనది దాదాపు 2000మందికి బాటసారులకు. ఇట్టికార్యక్రమానికి ఈరోజు దాతలుగా క్రీస్తు శేషులు నీలా శంభయ్య. వారి జ్ఞాపకార్థం ధర్మపత్ని కరుణ. కుమారుడు గోపి ప్రవల్లిక దంపతులు. ఇట్టి కార్యక్రమాములో పాల్గొన్నవారు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ నీలా రామ్మూర్తి. సెక్రటరీ చెరుకు రాము .ట్రెజరర్ చారాగుండ్ల వెంకటేశ్వర్లు. మరియు కొత్త లక్ష్మణ్. వుటుకురి నటరాజు. కందిబండ శ్రీనివాసరావు. ఉప్పల పుల్లయ్య .నిల శ్రీనివాస్. గుంటూరి శ్రీనివాసు. జూలూరి అశోక్ .తాళ్లూరి శ్రీనివాస్ .అనంతుల సత్యనారాయణ.

## లయన్స్ క్లబ్ నేరేడుచర్ల రావులపల్లి మోహన్ బిదీపిక వివాహ దినోత్సవ సందర్భంగా అల్పాహారం పంపిణీ కార్యక్రమం

### లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసఫ్ అధ్యక్షతన




**నేరేడుచర్ల;-మే 26 అన్వేషనేత్రం**

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు రావులపల్లి ప్రసాద్ కుమారుడు రావులపల్లి మోహన్ -- దీపిక దంపతుల వివాహ దినోత్సవ సందర్భంగా అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి హాజరై మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు బడుగు బలహీన వర్గాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయం అందించడంలో క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రతి సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్న రావులపల్లి ప్రసాద్ ని అభినందిస్తూ, వారి కుమారుడు మోహన్ మరియు కోడలు దీపిక దంపతులకు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని పేర్కొంటూ ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహమ్మద్ అబ్దుల్ కలీం, లయన్స్ క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, సీనియర్ సభ్యులు కందిబండ శ్రీనివాస్ రావు, సైదా నాయక్, లాయర్ విశ్వనాథం షావయ్య, బాల వెంకటేశ్వర్లు, మూలగుండ్ల వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాన్పహాడ్ దర్గా వద్ద విషాదం

### కరెంట్ షాక్‌తో కాంట్రాక్టర్ మృతి -- అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు



**పాలక వీడు:-మే 26 అన్వేషనేత్రం**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్పహాడ్ దర్గా వద్ద విషాద ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ షాక్‌కు గురై ఎస్ఆర్ కాంట్రాక్ట్ కంపెనీ ఓనర్ కుర్ర రవి మృతి చెందినట్లు సమాచారం. నిన్న గాలి దుమారంతో పడిపోయిన విద్యుత్ పోల్స్, లైన్లను సరిచేసే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై బంధువులు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



తిరుమలగిరి, చివ్వేంల మండలాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేస్తున్న జిల్లా కలెక్టర్

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా అంకన్నగారి నాగరాజ్ గౌడ్



ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారి చేతుల మీదుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ గారు , ఎల్లారెడ్డి ఎమ్మెల్యేలు మదన్ మోహన్ గారు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతరావు గార్ల నేతృత్వంలో డిసిసి అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ గారి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా అంకన్నగారి నాగరాజ్ గౌడ్ గారు నియామక పత్రం అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను నియమించేందుకు కృషి చేసిన ప్రభుత్వ సలహాదారు గౌ"మహమ్మద్ షబ్బీర్ అలీ గారికి, డిసిసి అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్ గారికి,పెద్దలకు, యువ నాయకులు ఇలియాస్ బాయ్ గారికి, సీనియర్ కాంగ్రెస్ శ్రేణులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



# 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవితం బీమా'

### సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లు

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి నిర్ణయం





రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడంతో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కెబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగింది. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొన్నారు.

**12 రోజుల పాటు విభిన్న కార్యక్రమాలు**

గ్రామ సభ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ఇప్పటివరకు నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాల ప్రగతిని సమీక్షించిన కేబినెట్ సబ్ కమిటి రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జూన్ 02 నుండి 12 వరకు నిర్వాహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా 'పర్యావరణ వారోత్సవం', రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహిళా-శిశు రక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశం చేశారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు.

**ప్రతి కుటుంబానికి 'ఇందిరమ్మ బీమా' రక్షణ**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవితం బీమా' పథకం అమలుపై కేబినెట్ సబ్ కమిటి సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు.

**బీమా పథకం కీలక నిర్ణయాలు:**

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహ స్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు) ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన 'లోగో'ను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు. ఈ మేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిపి సి.వి ఆనంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజు, నవీన్ మిత్తల్, వాణి ప్రసాద్, దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ కుమార్ సుల్తానీయా, గౌరవ్ ఉప్పల్, తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.



హన్మకొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన ాూ×జజ ఎస్సీ సెల్ చైర్మన్ రాజేందర్ పాల్ గౌతమ్ గారికి మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ మనుకొండురు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారికి మరియు ాూ×జజ ఎస్సీ సెల్ కో ఆర్డినేటర్ ంఓ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం అన్నగారికి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్న గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ నియామక ఆర్డర్స్‌ను గౌరవంగా స్వీకరించడం నాకు ఎంతో గర్వకారణం.
సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, పార్టీ బలోపేతం కోసం, ఎస్సీ సమాజ హక్కుల సాధన కోసం కట్టుబడి పనిచేస్తాను.
నాపై విశ్వాసం ఉంచిన ప్రతి నాయకుడికి, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను."
అరూరీ సాంబయ్య హన్మకొండ జిల్లా ంఓ ఎవశ్రీశ్రీ చైర్మన్
9848720844

## కల్తీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలన్న ఎమ్మెల్యే

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ రైతులకు కీలక సూచనలు
చేశారు రోహిణి కార్తె ప్రాంభమైన
నేపథ్యంలో మార్కెట్లో కీ వచ్చే కల్తీ
విత్తనాలపై అప్రమత్తంగా ఉండాల
నీ హెచ్చరించారు రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు
వ్యవసాయ శాఖ అధికారులను
సంప్రదించాలి విత్తనాల విషయం
లో ఎలాంటి లోపాలున్న వాళ్ళ దృష్టిలో ఉంచాలని ఎలాంటి లోపాలున్న వెంటనే పరిస్కరించి
రైతులకు ఇబ్బంది లేకుండా చూసుకుంటారు ఇంకా మీకు ఎవ్వరు సహకరించకున్న నా ద్రుష్టి
కీ తీసుక రావాలి కల్తీ విత్తనాల
విషయంలో వెంటనే పరిష్కరిస్తా
మీరు ఎలాంటి ఇబ్బందులు పడవొద్దు నకయినా మా పిఏ ఆయన ఫోన్ చేయవచ్చు
గమనించగలరు 8008410031



## సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష




**హైదరాబాద్, మే 26 :**

భారత ఎన్నికల సంఘం రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ంఱతీ) ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అలాగే అనర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఎఎస్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బిఆర్‌కెఆర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, ఉప ప్రధాన ఎన్నికల అధికారి (ఎఫ్‌ఏసీ) జి.ఎస్. చారిలతో కలిసి ప్రత్యేక సమగ్ర సవరణ (ాూ×=) కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిహెచ్‌ఎంసి కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. మను చౌదరి, ఐఏఎస్, సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (జు=ాం) హాజరయ్యారు. ాూ×= ప్రక్రియ నిర్వహణలో బూత్ స్థాయి అధికారులు (దీూాం)ల కీలక పాత్ర పోషిస్తున్నందున వారికి తగిన శిక్షణ ఇవ్వాలని జు=ాలకు సూచించారు. అలాగే దీూాల పనివిధానంపై నిరంతరం సమీక్షిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే ఎత్తైన అపార్ట్‌మెంట్ భవనాలు, గేటెడ్ కమ్యూనిటీలపై ప్రత్యేక దృష్టి సారించి ాూ×= ప్రక్రియ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని జు=ాలకు సూచించారు. పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా మురికివాడలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ ప్రక్రియను మరింత సరళీతరం చేయడానికి ఎన్యూమరేషన్ ఫారాలు ఆంగ్లం, తెలుగు భాషాల్లో ఉంటాయని తెలిపారు. అలాగే ఎ×ూ, ఎఎ×ూ ఓటర్ల మ్యాపింగ్ సక్రమంగా జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ాూ×= ప్రక్రియ నిర్వహణలో పాలుపంచుకున్న క్షేత్రస్థాయి సిబ్బందిని ప్రోత్సహించేందుకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దీూాకు "బెస్ట్ దీూా అవార్డు" అందజేయనున్నట్లు ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించారు.




మహిళా వారోత్సవాల్లో భాగంగా బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12 లో వర్కింగ్ ఉమెన్ హాస్టల్, సఖి కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క గారు ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ గారు, ఎమ్మెల్యే దానం నాగేందర్ గారు, మహిళా కమిషన్ చైర్ పర్సన్ విజయలక్ష్మి గారు, చైల్డ్ కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి గారు, సభ్యులు, ఉమెన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి గారు తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్న... "రెయిన్ బో హెమ్స్"లో విద్యను అభ్యసిస్తున్న... యువ సెయిలర్ రమేజా భానును రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క సచివాలయంలో అభినందించారు. ఒమన్, సింగపూర్‌లలో నిర్వహించిన అంతర్జాతీయ సెయిలింగ్ పోటీల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన రమేజా భాను, పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విశిష్ట ప్రతిభ కనబరిచారు. వచ్చే వారం మొరాకోలో జరగనున్న అంతర్జాతీయ సెయిలింగ్ పోటీల్లో మరోసారి భారతదేశం తరఫున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రమేజా భాను మంత్రి శ్రీమతి సీతక్కను కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. రమేజా భానును అభినందిన మంత్రి సీతక్క.. భవిష్యత్తులో భాను మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తెలంగాణ యువత అంతర్జాతీయ వేదికలపై దేశానికి కీర్తి తీసుకురావడం గర్వకారణమని అన్నారు. రమేజా భాను వంటి ప్రతిభావంతులైన యువ క్రీడాకారిణులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. మొరాకోలో జరగనున్న పోటీల్లో రమేజా భాను విజయంతో తిరిగి రావాలని శుభాకాంక్షలు తెలిపారు.

## వర్షాకాలానికి ముందే సమస్యల పరిష్కారం చేయాలి

**3వ డివిజన్‌లో డ్రైనేజీ, మట్టి రోడ్లు, విద్యుత్ సమస్యలపై కార్పొరేటర్ పేర్ల మల్లేశ్వరి--అశోక్ చంద్ర వినతి**

**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 26 :**

నల్గొండ నగరపాలక సంస్థ సాధారణ సమావేశంలో 3వ డివిజన్‌కు సంబంధించిన పలు ప్రజా సమస్యలను డివిజన్ కార్పొరేటర్లు పేర్ల మల్లేశ్వరి--అశోక్ చంద్ర ప్రస్తావించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు చేపట్టాలని మేయర్ మరియు సంబంధిత అధికారులను కోరారు. డివిజన్ పరిధిలోని పాతపల్లె నుంచి శేషమ్మగూడెం వెళ్లే మార్గంలో కనకదుర్గమ్మ ఆలయం సమీపంలో గతంలో ప్రారంభించిన ఓపెన్ డ్రైనేజీ నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిందని సమావేశంలో వివరించారు. డ్రైనేజీ పనులు పూర్తికాకపోవడంతో మురుగునీరు పక్కనే ఉన్న వ్యవసాయ పొలాల్లోకి వెళ్లడంతో రైతు తన పొలంలోకి నీరు రాకుండా మూడు టిప్పర్ల మట్టిని పోసి డ్రైనేజీ మార్గాన్ని మూసివేశాడన్నారు. అప్పటి నుంచి మురుగునీరు ప్రధాన రహదారిపైకి చేరి బురదమయంగా మారిందని, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, వృద్ధులు, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. వర్షాలు ప్రారంభమైతే పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశముండటంతో వెంటనే డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా 3వ డివిజన్‌లోని పలు కాలనీల్లో ఇప్పటికీ మట్టి రోడ్లే ఉండటంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ఈ రహదారులు పూర్తిగా బురదమయంగా మారి అత్యవసర సేవలు కూడా కాలనీలకు చేరలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. చిన్నారులు పాఠశాలలకు వెళ్లడంలో, ఉద్యోగులు విధులకు చేరడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల డివిజన్‌లోని అన్ని మట్టి రోడ్లను దశలవారీగా సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్‌లో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, తక్కువ వోల్టేజ్ సమస్యతో గృహాలు మరియు చిన్న వ్యాపారాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని



సమావేశంలో ప్రస్తావించారు. జనాభా పెరుగుతున్న ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను మెరుగుపర్చాలని అధికారులను కోరారు. కాలనీవాసుల మౌలిక సదుపాయాల అభివృద్ధికి నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని సమావేశంలో తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## ఆట



# రిషబ్ పంత్‌కు బీసీసీఐ బిగ్ షాక్!

సీఎస్కేతో జరిగిన కీలక మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ అద్భుత విజయాన్ని సాధించింది. లక్నో జట్టు గెలిచినా ఆ జట్టు కెప్టెన్ రిషబ్ పంత్ కు బీసీసీఐ బిగ్ షాక్ ఇచ్చింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గానూ పంత్‌పై బీసీసీఐ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. లక్నోలోని ఎకానా స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ రిషబ్ పంత్ కు రూ.12 లక్షల జరిమానా విధించింది. ఐపీఎల్ ప్రవర్తన నియమావలిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం కనీస ఓవర్ రేట్ నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకు రిషబ్ పంత్‌ను దోషిగా తేల్చారు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు ఈ సీజన్లో ఇది మొదటి తప్పిదం కావడంతో కేవలం కెప్టెన్‌కు మాత్రమే రూ. 12 లక్షల జరిమానాతో సరిపెట్టారు. ఒకవేళ ఇదే తప్పు మళ్లీ పునరావృతమైతే జరిమానా మొత్తం పెరగడంతో పాటు జట్టులోని మిగిలిన సభ్యులకు కూడా మ్యాచ్ ఫీజులో కోత పడే అవకాశం ఉంటుంది. ఈ సీజన్ ముగియడానికి మరో 15 రోజులు మాత్రమే ఉండటంతో మ్యాచ్‌ల తీవ్రత దృష్ట్యా బౌలింగ్ సమయాన్ని నియంత్రించడం కెప్టెన్లకు పెద్ద సవాలుగా మారింది. ఈ మ్యాచ్‌లో లక్నో జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించడంపై కెప్టెన్ రిషబ్ పంత్ సంతోషం వ్యక్తం చేశాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెజెంటేషన్‌లో రిషబ్ పంత్ మాట్లాడుతూ.. ఈ విజయం జట్టు నైతిక స్థైర్యాన్ని ఎంతగానో పెంచిందని అన్నాడు. ఈ సీజన్ ఎలా ముగిసినా సరే, లక్నో జట్టుగా గర్వపడేలా ఆడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశాడు. అలాగే జట్టులోని ఆటగాళ్లందరికీ స్పష్టమైన బాధ్యతలు అప్పగించడం వల్లే ఈ విజయం సాధ్యమైందని, తీవ్రమైన ఒత్తిడి ఉండే ఇలాంటి టోర్నమెంట్లలో వ్యూహాలను చాలా సరళంగా ఉంచుకోవడం ముఖ్యమని పంత్ పేర్కొన్నాడు. ఇదే క్రమంలో లక్నో పేసర్ ఆకాష్ సింగ్ ప్రదర్శనను రిషబ్ పంత్ ప్రత్యేకంగా అభినందించాడు. ఆకాష్ సింగ్ ప్లాన్స్ మార్చకుండా క్రమశిక్షణతో బౌలింగ్ చేశాడని, అతని కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని కొనియాడాడు. అలాగే టాక్టికల్ నిర్ణయాల్లో భాగంగా ఇద్దరు విదేశీ ఆటగాళ్లను ఓపెనర్లుగా పంపి, నికోలస్ పూరన్‌ను వన్ డౌన్‌లో (నంబర్ 3) బ్యాటింగ్‌కు పంపాలనే వ్యూహం కూడా తమకు బాగా కలిసివచ్చిందని రిషభ్ పంత్ వివరించాడు.

# టైటిల్ గెలవాలంటే ఆటగాళ్ళు రాణించాలి

## గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్

బ్యాటర్లతో మ్యాచ్‌లు గెలవచ్చని, టైటిల్ గెలవాలంటే మాత్రం బౌలర్లు రాణించాలని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. అదృష్టవశాత్తు ఈ సీజన్‌లో తమ బౌలర్లు అదరగొడుతున్నాడని తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో గుజరాత్ టైటన్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఈ సందర్భంగా మాట్లాడిన శుభ్‌మన్ గిల్ పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే బౌలింగ్ ఎంచుకున్నానని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్‌పై తేమ ఉన్నట్లు కనిపిస్తుంది. నిన్న వర్షం పడటంతో పిచ్ కొంచెం జిగటగా ఉంది. సెకండ్ ఇన్నింగ్స్ సమయంలో పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారవచ్చు. మా బౌలర్ల అసాధారణ ప్రదర్శనతో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గెలిచాం. మా బౌలర్లను మేం నమ్ముతున్నాం. బ్యాటర్లు మ్యాచ్‌లు గెలిపించవచ్చు. కానీ టైటిల్ గెలవాలంటే బౌలింగ్ విభాగం ఫామ్‌లో ఉండాలి. అదృష్టవశాత్తూ మా బౌలర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. ఈ సీజన్‌లో మా బౌలింగ్ విభాగం అత్యుత్తమంగా ఉంది. మాకు మంచి మూమెంటమ్ లభించింది. మా నిలకడైన ప్రదర్శనను కొనసాగించాలి. ప్రస్తుతం ఏ జట్టును తక్కువ అంచనా వేసే దశ కాదు. మేం తదుపరి రెండు మ్యాచ్‌లు గెలిచి టాప్-2లో నిలవాలనుకుంటున్నాం. టాప్-2లో నిలిస్తే అదనపు ప్రయోజనం చేకూరుతోంది. మరో మ్యాచ్ ఆడే అవకాశం దక్కుతుంది. ఆ మ్యాచ్ ఆడే పరిస్థితి రాకూడదని మేం కోరుకుంటున్నాం. కానీ ఆ ఆప్షన్ ఉండటం వల్ల సహజంగా ఆడే అవకాశం లభిస్తుంది. ఈ మ్యాచ్‌లో మేం మా విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతున్నాం.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిస్తే బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే అన్నాడు. పిచ్‌లో తేమ ఉన్నప్పటికీ, గాలులు వీస్తున్నాయని, సెకండ్ ఇన్నింగ్స్‌లో పెద్దగా మార్పు ఉండే అవకాశం లేదన్నాడు. తాము ఇంకా మూడు మ్యాచ్‌లు గెలవాలని, ఒక్కో మ్యాచ్ గెలిచి, ఆ తర్వాత ఏం జరుగుతుందో చూడాలన్నాడు. గత ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు గెలవడం సంతోషంగా ఉందని, తమ జట్టు కాంబినేషన్ కూడా సెట్ అయ్యిందన్నాడు. ఏది ఏమైనా బ్యాటింగ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి, బౌలింగ్ సత్తా చాటే ప్రయత్నం చేస్తామని తెలిపాడు. వరుణ్ చక్రవర్తి జట్టులోకి తిరిగి వచ్చాడని చెప్పాడు.






RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఐశ్వర్యారాయ్

సందడిగా జరిగే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఐశ్వర్యారాయ్ ఎప్పుడూ హైలైట్‌గా నిలుస్తుంటారు. అయితే ఈసారి ఆమె ఈ వేడుకకు హాజరుకావడం లేదంటూ కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. వీటికి చెక్ పెడుతూ ఈ బ్యూటీ తన కుమార్తెతో కలిసి ఫ్రాన్స్‌కు బయల్దేరారు. దీంతో కేన్స్‌లో చివరిరోజు ఐశ్వర్య సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. ఒక ప్రముఖ బ్రాండ్ తరఫున ప్రతి ఏటా కేన్స్ రెడ్ కార్పెట్‌పై హొయలొలికించే ఐశ్వర్య ఈసారి ప్రచార చిత్రాల్లో కనిపించకపోవడంతో రూమర్స్ మొదలయ్యాయి. ఆమెకు బదులుగా ఈసారి బాలీవుడ్ నటి అలియా వెళ్లారంటూ కథనాలు వచ్చాయి. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. తాజాగా ఆమె ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించడంతో వాళ్లు సంబరపడుతున్నారు. ఈసారి ఈ కేన్స్ క్వీన్ ఎలాంటి లుక్స్‌తో మెస్మరైజ్ చేయనున్నారో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటిసారి 2002లో కేన్స్‌కు వెళ్లిన ఐష్.. అప్పటినుంచి ప్రతి ఏడాది తన ప్రత్యేకమైన దుస్తులతో మెరుస్తూనే ఉన్నారు. గతేడాది కూడా భారతీయత ఉట్టిపడేలా చీరతో వచ్చిన ఆమె.. నుదుటిన సింధూరంతో అందరి దృష్టిని ఆకర్షించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు కేన్స్ వేదికగా తన లుక్‌తో మద్దతు ఇచ్చి సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారు.



# వినాయక చవితికి జైలర్-2 ?

'టైగర్ కా హుకుం'.. అంటూ ముత్తువేల్ పాండియన్‌గా మరోమారు బాక్సాఫీస్ బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు రజనీకాంత్. ఆయన 'జైలర్'లో ఇదే పాత్రతో అందర్నీ అలరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ విజయవంతమైన సినిమాకి కొనసాగింపుగా 'జైలర్ 2' సిద్ధమైంది. నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మించింది. మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్ తదితరులు ప్రత్యేక పాత్రలు పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాని వినాయక చవితి సందర్భంగా సెప్టెంబరు రెండో వారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. దీని కోసం రెండు తేదీల్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనికి తగ్గట్లే ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్ని వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రానికి అనిరుధ్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తిక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.

# ఓటిటిలోకి మోహన్ లాల్, మమ్ముట్టిల పేట్రియాట్

మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు అగ్ర కథానాయకులు మమ్ముట్టి, మోహన్‌లాల్ కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'పేట్రియాట్' ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో పొలిటికల్ అండ్ స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ క్రమంలోనే థియేటర్లలో విడుదలైన కొన్ని వారాలకే ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ జీ5 ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకోగా.. జూన్ 5 నుంచి ఈ సినిమాను డిజిటల్ ఎ÷-లాట్‌ఫారమ్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జీ5 వెల్లడించింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఈ చిత్రం ఒకేసారి స్ట్రీమింగ్ కానుంది. మమ్ముట్టి, మోహన్‌లాల్ చాలా కాలం తర్వాత స్క్రీన్ షేర్ చేసుకోవడం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవగా, ఇందులో ఫహాద్ ఫాజిల్ ప్రధాన విలన్ పాత్రలో నటించారు.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434